

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 12-5-2025 పేజీలు: 8




స్పీకర్ అయ్యన్నపాత్రుడును కలిసిన మేయర్ పీలా

8వ పేజీలో

# ఒదుగుతూ.. ఎదిగిన నేత
# పల్లా శ్రీనివాస్



(మేజర్ న్యూస్, రీజినల్ బ్యూరో చీఫ్)

ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని చెప్తుంటారు పెద్దలు. ఈ సత్యాన్ని ఏ కొద్ది మందో పాటిస్తూ ఉంటారు. అందులో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీను ఒకరు. పల్లా శ్రీనివాస్ తండ్రి పల్లా సింహాచలం ఒకప్పుడు రాజకీయ దురంధరుడు. రాజకీయంగా ఆయన ప్రజాహితం నిర్ణయాలే తీసుకుంటూ ఉండేవారు. మంచి వాళ్లకు మంచివాడు. చెడ్డ వాళ్లని చేరదీయని మనస్తత్వం ఆయనది. అదే సమయంలో పల్లా శ్రీనివాస్ ఉన్నత విద్యను అభ్యసిస్తున్నాడు. ఎంటెక్ పూర్తి చేసి మరిన్ని ఉన్నత చదువులు చదవాలన్న ఆలోచన శ్రీనివాసుకు ఉండేది. అయితే పల్లా సింహాచలం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకునేందుకు ఆ కుటుంబంలో శ్రీనివాస్ తప్ప వేరొకరు లేరు. ఉన్నత చదువు చదువుకున్న శ్రీనివాస్ రాజకీయాల్లోకి వస్తే రాణిస్తాడు అని అందరూ భావించి ఆయన చేత రాజకీయ అరంగేట్రం చేయించారు. పార్టీలో అనేక పదవులను అనుభవిస్తూనే 2014లో జరిగిన ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీను విజయం సాధించారు.

ఆ తర్వాత కొంతకాలం రాజకీయ ఒడిదుడుకులను చవి చూసినప్పటికీ 2024 లో జరిగిన ఎన్నికల్లో సుమారు 95 వేల ఓట్లకు పైగా మెజార్టీని సాధించి రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా శ్రీనివాస్ గుర్తింపు పొందాడు. రెండోసారి ఎమ్మెల్యే అయిన శ్రీనివాస్ కు ఈ ప్రభుత్వంలో మంత్రి పదవి లభిస్తుందని చాలామంది భావించారు. అయితే యువకుడు, ఉత్సాహవంతుడైన శ్రీనివాస్ కు పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు భావించారు. చంద్రబాబు నాయుడుకు, లోకేష్ కు అత్యంత ఆప్తుడుగా ఉన్న శ్రీనివాస్ ఆ బాధ్యతలు తీసుకుని పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమంది సమస్యలకు పరిష్కారం చూపిస్తూ పార్టీ అధినేత మన్ననలు అందుకుంటున్నాడు పల్లా శ్రీనివాస్. తన సొంత నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూనే, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పార్టీపరంగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతున్నారు పల్లా శ్రీనివాస్.













# బీజేపీ దుర్మార్గాలకు పాల్పడుతోంది: నాగేశ్వరరావు



**విశాఖపట్నం, మే 11, మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చేందుకు బిజెపి అన్ని దుర్మార్గాలకూ పాల్పడుతోందని, రాజకీయ ప్రయోజనాలే ముఖ్యంగా వ్యవహరిస్తోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు దుయ్యబట్టారు. విశాఖలో ఆదివారం సీపీఐ జిల్లా మహాసభల్లో దేశంలోని రాజకీయ వాతావరణం, పార్టీ కార్యాచరణ, పార్టీ నిర్మాణం తదితర అంశాలపై మాట్లాడారు. మతాన్ని రాజకీయ ఆయుధంగా బిజెపి వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల మధ్య చిచ్చుపెట్టి, చీల్చి తమ వైపు తిప్పుకొని అధికారంలోకి వస్తోందని విమర్శించారు. అయితే బిజెపి ప్రయత్నాలు అన్నిసార్లూ పనిస్తాయని భావించాల్సిన అవసరం లేదన్నారు. మనదేశంలో ప్రజలు మతం ఆధారంగా ఓట్లు వేసే పరిస్థితి లేదని చెప్పారు. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2014లో కాంగ్రెస్ అవినీతి , కుంభకోణాలకు వల్ల బిజెపి అధికారంలోకి వచ్చిందని అన్నారు . దానికి తోడు మభ్యపెట్టే హామీలు కలిసి వచ్చి బిజెపి అధికారంలో కి వచ్చిందన్నారు. గాంధీ సోషలిజాన్ని తీసుకొస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రజల ఖాతాల్లో 15 లక్షల చొప్పున వేస్తామని, బిజెపి రైతుల పార్టీ అని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. వీటిలో ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అయినా 2019లో రెండోసారి అనేక కుయుక్తులతో బిజెపి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇడియాలు ఏమయ్యాయని ప్రశ్నించాడు. మూడోసారి 420 సీట్లు సొంతంగా గెలుస్తామని చెప్పి నేరుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సీట్లు కూడా బిజెపి తెచ్చుకోలేకపోయిందని గుర్తు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకి వ్యతిరేక మంత్రి సిపిఐ, సిపిఎం దేశంలో బస్సు యాత్ర నిర్వహించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో యూపీఏ- 2 కి వ్యతిరేకంగా వామపక్షాలు పార్లమెంటులో అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టాయని.. ములాయం సింగ్ యాదవ్, మాయావతిల వల్ల అవిశ్వాసం వీగిపోయిందని చెప్పారు. అయితే వామపక్షాల వల్ల ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ వంటి పలు చట్టాలు వచ్చాయని తెలిపారు. బిజెపి కాంగ్రెస్ లకు వ్యతిరేకంగా మూడో ప్రత్యామ్నాయం కోసం వామపక్షాలు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ఏర్పడి బలపడుతున్న పరిస్థితుల్లో మిగతా పార్టీలతో కలిసి ఎన్డీఏ కూటమిని బిజెపి తిరిగి తీసుకొచ్చిందన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై బిజెపి దృష్టి పెట్టిందని చెప్పారు. అధికారం కోసం రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలను రూపొందించుకొని ప్రజలతో మమేకమవ్వడానికి పార్టీ కృషి చేయాలని అన్నారు. సిపిఐ సీనియర్ నాయకుడు పల్లెటి పోలయ్య పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కె వనజాక్షి, కె సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు అధ్యక్ష వర్గంగా ఉన్న ఈ మహాసభలో పార్టీ సీనియర్ నాయకుడు మానం ఆంజనేయులు, పి దుర్గా భవాని, జె వి సత్యనారాయణమూర్తి, ఎ జె స్టాలిన్, డి ఆదినారాయణ, సీహెచ్ రాఘవేంద్రరావు, జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, పలువురు జిల్లా వ్యాపితంగా ఎంపిక చెయ్యబడిన 162 మంది ప్రతినిధులు పాల్గొన్నారు

## గ్రామ దేవతల మూడవ వార్షికోత్సవం



**మెళియాపుట్టి, మే 11, మేజర్ న్యూస్:** మెలియాపుట్టి మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలోగల రామచంద్రపురం .గిరిజన గ్రామంలో చింతల పోలమ్మ తల్లి మరియు పాతపట్నం అమ్మ తల్లి గ్రామ దేవతల మూడవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముగ్గురు అమ్మవార్లనును భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమ లతో అమ్మ వారిని పూజించి , నైవేద్యాలు సమర్పించి మురాటలు పోసి అమ్మవార్లకు చల్లదనం చేశారు. చల్లగా చూడమ్మా అంటూ భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గూడ. ఎండయ్య మాజీమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన. రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ గూడ వసంతకుమారి, వెంకటాపురం సర్పంచ్ ప్రతినిధి బెజ్జి పాపారావు దుక్క .శంకర్ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాతృ దినోత్సవం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ



**కూర్మన్నపాలెం, మే 11, మేజర్ న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో కణితి అంబేద్కర్ కాలనీలో 87వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ సందర్భంగా నిరుపేద తల్లులకు మరియు మహిళలకు ఆదివారం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక మొదట శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అలాగే పాకిస్తాన్ సైనికులతో పోరాడుతూ జమ్మూ కాశ్మీర్లో అమరుడైన అగ్నివీర్ జవాన్ మురళి నాయక్ మరియు వీర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం మాతృ దినోత్సవం సందర్భంగా చింతలపూడి వెంకటరామయ్య చేతుల మీదగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ మాతృ దినోత్సవ సందర్భంగా తల్లులకు మరియు మహిళలకు చీరలు పంపిణీ చాలా సంతోషమని ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఇల్లపు రాముకి అభినందనలు తెలుపుతూ అలాగే వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, అభిమానులకు ఎటువంటి సమస్య వచ్చినా నా వంతు సహాయం చేస్తానని సభా వేదికగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, కర్రి నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, ఎస్ పాపారావు,గాలి ఆనంద్, సబ్బవరపు ఈశ్వరరావు, నర్వ రమణ, బడగల రాము, జొన్నకూటి విజయకుమార్, ఎస్ పార్వతి, మల్ల సూరిబాబు, దొడ్డి కనకరాజు, గెద్దాడ అప్పన్న, డబ్బాల సత్తిబాబు, మార్పు గోవిందా, దాసరి అప్పడు,, కర్రి నాగేశ్వరరావు, ప్రగడ రాము,గాలి నూకరాజు, మింది రాజు, జేరిపోతుల ఆదినారాయణ, సేనపతి అప్పారావు, కారణం లక్ష్మి, బుగిడి రామలక్ష్మి, కానమహాలక్ష్మి, పారిపిల్లి, వానిరసి వెంకట్రావు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

## నాగార్జునతో భేటీ అయిన శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్



**చీపురుపల్లి మే 11 మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునను శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ ఆదివారం స్థానిక నాగార్జున నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమపై ఉంచిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తమ పరిధిలో పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో బ్యాంకు సేవలను అందజేస్తూ వారి సమస్యల పట్ల నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు అధ్యక్షులు పల్లె సురేష్, జడ్పీటీసీ శివాల తేజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, బి ఆర్ ఆర్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



**మెళియాపుట్టి, మే 11, మేజర్ న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో పోలీసులు ఆదివారం ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేశారు. మత్తుపదార్థాల రవాణా అరికట్టడమే ధ్యేయంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని మెళియాపుట్టి ఎస్సై రమేష్ బాబు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతీవాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీలు చేస్తున్నామని అన్నారు. గంజాయి, అక్రమ మధ్యం, నిశేధిత మత్తుపదార్థాల రవాణా జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు. వాహనదారులు, లైసెన్సులు లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారికి అపరాధరుసుం విధిస్తున్నట్లు తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని అన్నారు. వాహనపత్రాలు లేకుండా ప్రయాణిస్తే ఉపేక్షించేదిలేదని తెలిపారు. ఆయనతోపాటు పలువురు సిబ్బంది ఉన్నారు.




## నూకాంబికను దర్శించిన విశాఖ మేయర్ పీలా



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఆదివారం అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకుల వేద మంత్రాలతో, పూర్ణకుంభంతో, ఆలయ పాలకవర్గ సభ్యులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), సహాయ కమిషనర్, ఆలయ ఈవో వెంపలి రాంబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేటర్లు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,%ఎ%కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లికి వందనం కార్యక్రమం



**కె. కోటపాడు, మే 11, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవించాలని అంగన్వాడి టీచర్ భూపతి లక్ష్మి కోరారు. ఆదివారం ఆమె కే కోటపాడు మండల కేంద్రంలోని అంగన్వాడి భవనంలో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు బిడ్డలచే పూలు చల్లించి పాదాభివందనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అమ్మ దినోత్సవం ప్రాథమిక బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డోకల కుమారి, అంగన్వాడీ పరిధిలోని తల్లులు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్స్ పంపిణీ




**దేవరాపల్లి, మే 11, మేజర్ న్యూస్ :** మండలంలోని కాశీపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లును పార్టీ దేవరాపల్లి మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యకర్తల శ్రేయస్సు కోసం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదానికి గురైతే 50 వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంత గొప్పటి అవకాశాన్ని కార్యకర్తలకు కల్పించినందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి గుమ్మడి శ్రీరామ్ , మండల ఉపాధ్యక్షులు తామరణ సూరిబాబు , మండల ప్రధాన కార్యదర్శి పైడా మధుసూదన రావు, జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## స్టేట్ ఉషు ఛాంపియన్షిప్ పోటీలకు 17 మంది బాకర్లు ఎంపిక



**నర్సీపట్నం, మే 11 మేజర్ న్యూస్ :** ఈనెల 12 నుండి 14 వరకూ కర్నూల్ లో జరుగనున్న సబ్ జూనియర్ మరియు సీనియర్ బాయ్స్ & గర్ల్స్ రాష్ట్ర స్థాయి ఉషూ టోర్నమెంట్ నకు నర్సీపట్నం నుండి 17 మంది క్రీడా కారులు పాల్గొంటున్నారు. స్థానిక నింజాస్ అకాడమీ కోచ్ ప్రియాంక ఆధ్వర్యంలో ఈ క్రీడాకారులు పోటీలకు తరలి వెళ్లారు. నింజాస్ అకాడమి డైరెక్టర్లు సుతాపల్లి శ్రీకాంత్, వెలగా నారాయణ రావు , అల్లాడ సురేష్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ క్రీడాకారులను అభినందించి, పోటీలలో మంచి ప్రతిభ కనపరిచి నర్సీపట్నంకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాప్ కోచ్ అబ్బు మాట్లాడుతూ, క్రీడాకారులకు ఇది ఒక మంచి అవకాశమని, జాతీయ అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ లొ రాణించేవారికి ప్రభుత్వం చాలా మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లేకుండానే ప్రభుత్వం ఉద్యోగ అవకాశం ఇస్తుందని తెలిపారు. ఇకపై స్పోర్ట్స్ లో పతకాలే లక్ష్యంగా చేసుకొని సాధన చేస్తే మంచి ఉద్యోగాలతో పాటు కాష్ అవార్డులు రివార్డులు లభిస్తున్నట్లు తెలిపారు.

## పెళ్లయిన మూడు రోజులకే అనంత లోకాలకు వెళ్లిన వరుడు

**రావికమతం మే 11 మేజర్ న్యూస్:** పెళ్లయిన మూడు రోజులకే అనంతలోకాలకు వెళ్లిన యువకుడు ఉదంతం మీది భర్త మరణంతో శోక సముద్రంలో మునిగిన భార్య ఈ దుర్ఘటన కు సంబంధించి ఎస్ఐ రఘువర్మ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలో పి. కొట్నాబిల్లికి చెందిన ఆసరి జగదీష్ 24 నీట మునిగి మృతి చెందారని ఎస్సై చెప్పారు.. ఈనెల 8న ఇదే గ్రామానికి చెందిన యువతి తో వివాహం అయిన జగదీష్ మిత్రులతో కలిసి శనివారం గ్రామానికి సమీపంలో ఉన్న క్వారీ తవ్వకాల వలన ఏర్పడిన గోతిలో నీటిలో స్థానానికి వెళ్లారు. మిత్రులందరికీ తిరిగి ఇంటికి చేరుకున్నప్పటికీ జగదీష్ రాకపోవడంతో బంధువులు శనివారం రాత్రి బంధువులు ఇళ్ల వద్ద విచారించినప్పటికీ కనిపించలేదు. ఆదివారం ఉదయం క్వారీ తవ్వకాలవల ఏర్పడిన గోతిలో ఉన్న నీటిలో శవమై



తెలివైన తండ్రి సీతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా పెళ్లి జరిగిన సంతోషంలో పార్టీ ఇచ్చేందుకు మిత్రులతో కలిసి క్వారీ గోతి వద్దకు వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. క్వారీ తవ్వకాలు వలన ఏర్పడిన ప్రమాదకరమైన ఈ గొయ్యి లో గతంలో కూడా పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఇంకెంతమంది ప్రాణాలను ఈ గొయ్య తీసుకుంటుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

## వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి




**మునగపాక మే 12 మేజర్ న్యూస్:** కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంపై తప్పుడు ప్రచారాలు వైసిపి నేతలు మానుకోవాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు విమర్శించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, రాజకీయ సామాజిక గుర్తింపు ఒక్క తెలుగుదేశం పార్టీతోనే లభించిందని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి సీఎం చంద్రబాబు వరకు బీసీలకు మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తూ , మహిళలను స్వయం ఉపాధి ద్వారా వారికి ఆర్థికంగా లబ్ధి చేకూర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారని అన్నారు, అనేక స్కామ్ లో ఏ వన్ గా ఉన్న వైయస్ జగన్ మా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో 746 కుట్లు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థాయిలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు, ఈ సమావేశంలో నియోజకవర్గ తెలుగు మహిళ యువత అధ్యక్షురాలు పెంటకోట స్వాతి తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబరాలు



**అచ్చుతాపురం మే 11 మేజర్ న్యూస్:** శాఖ గ్రంథాలయం నక కు ఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరైన విద్యార్థులు బుక్ రీడింగ్ చేస్తున్న విద్యార్థులు స్థానిక లైబ్రేరియన్ అధికారి డి కోటేశ్వరరావు 'పిల్లలకు అల్లులు హచ్చులు కుఉన్న భేదాలను వివరించారు అంతేకాకుండా వారిచే నీతి కథలు కూడా చదివించడం జరిగినది అనంతరం వచ్చిన పిల్లలకు బిస్కెట్లు పంపని చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్టు.



**కశింకోట మే 11, మేజర్ న్యూస్:** మండలంలోని బయ్యవరం పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురును అరెస్టు చేసినట్లు కశింకోట పోలీసులు ఆదివారం తెలిపారు.కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుళ్లు మూర్తి, లక్ష్మణ్, రాజశేఖర్ లతో కలిసి బయ్యవరం గ్రామ పరిసర ప్రాంతంలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న విషయం, విశ్వాసనీయ సమాచారంతో అక్కడ దాడి నిర్వహించారు.దాడిలో అనుమతులులేని రీతిలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు గుర్తించి పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి గేమింగ్ కార్డులు, 28,040 నగదు, 5 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు.

## మాజీ సైనికులకు ఘనంగా
# సన్మానించిన ముస్లిం సోదరులు



**బొబ్బిలి,మే 11: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో, శత్రుదేశం పాకిస్తాన్ పై లిఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత విజయాన్ని కాంక్షిస్తూ బొబ్బిలి జామియా మస్జీద్ నుండి పాత కోటలో గల మాజీ సైనికుల కార్యాలయానికి ర్యాలీ గా వెళ్లి మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు. వారు దేశానికి చేసిన సేవలను కొనియాడి వారందరికీ గౌరవ వందనం(సెల్యూట్) చేయడం జరిగింది. అనంతరం యుద్ధంలో అసువులు బాసిన అమరుడు,వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయం దగ్గర విద్యార్థులకు క్రీడా పోటీలు



**తెర్లా, మే 11( మేజర్ న్యూస్):** వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా స్థానిక గ్రంథాలయం దగ్గర ఆదివారం విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో విద్యార్థులకు బాల్ బ్యాట్మెంటన్ కోకో వాలీబాల్ కబడ్డీ పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో తమ ఆరోగ్యం కోసం వినోదం కోసం గ్రంథాలయాలకు రావాలని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# రెల్లివలస సీసీ రహదారులు, డ్రైనేజీలు ఇంత అద్వాన్నమా?
## ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరేగ,మే 11,మేజర్ న్యూస్:** రాజకీయ పరిణితి కలిగి ఏళ్ల తరబడి దీర్ఘకాలికంగా ఎమ్మెల్యే, ఎంపీపీగా పనిచేసిన రెల్లివలస పంచాయతీలో అద్వానపు సీసీ రహదారులు, మురుకు కూపాలుగా ఉన్న డ్రైనేజ్ నుంచి రహదారుల మీదకే దుర్గంధం వచ్చి నిలిచిపోవడం చూసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చలించి పోయారు.పరిస్థితి ఇంత దారుణంగా ఉంటుందా అని అనుకోలేదంటూ ముక్కున వేలేసుకున్నారు. రెల్లివలస పంచాయితీ కూటమి నాయకుల అభ్యర్థన మేరకు మండలంలోని రెల్లివలస పంచాయతీని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదివారం విచ్చేశారు. పంచాయతీలో సిసి రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరిందంటూ సర్పంచు అప్పలరాజు సూచన మేరకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రతి వీధికి వెళ్లి డ్రైనేజీలను పరిశీలించారు. మురుగు కాలువలు నుంచి దుర్గంధం పేరుకుపోయి రహదారులపై నిలిచిపోవడం చూసి ఎమ్మెల్యే నిర్ఘాంత పోయారు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందని ఇతర నాయకులను అడుగగా డ్రైనేజీ నుంచి వెళ్లాల్సిన మురుగునీరుకు బయటకు పంపే పరిస్థితి లేకపోవడం వలన దుర్గంధం కాలువల్లోనే నిలిచిపోతుందని, గతంలో ఈ దుర్గంధం జలాలు పొలాలకు పంపే పరిస్థితి ఏర్పడేదని అది కూడా పూర్తిస్థాయిలో వెళ్లకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదంటూ పలు వీధులకు చెందిన మహిళలు ఎమ్మెల్యే ముందు మొరపెట్టుకున్నారు. పరిస్థితిని చక్కదుద్దాలని,లేకుంటే తమకు తీవ్ర వ్యాధుల బారిన పడక తప్పదని ఎమ్మెల్యేకు సమస్యలను వివరించారు. అలాగే పంచాయతీలో మరుగుదొడ్లు కూడా నిర్మించుకునేందుకు నివాసాల్లో స్థలాలు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యను కూడా పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు గ్రామస్తులు నివేదించారు. రహదారి ప్రధాన వీధిలో కూడా ఎమ్మెల్యే పరిశీలించగా వైకాపా మండల నాయకుడు ప్రధాన హాదారిని ఆక్రమించి గార్డెన్ వంటి అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత అద్వానంగా ఉన్న రెల్లివలస పంచాయతీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఇందుకు ముందుగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులను పంచాయతీలో ఉన్న సిసి రహదారులు డ్రైనేజీ లకు అంచనాలను తయారు చేయించే విధంగా ఆదేశిస్తానంటూ హామీ ఇచ్చారు. అదే విధంగా వీధుల్లో ఉన్న మురుగునీరును పంట పొలాల్లోకి కాకుండా టీఎస్పీల ద్వారా బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అలాగే రహదారులు పాడు చేయకుండా ఉండేందుకు మరుగుదొడ్ల నిర్మాణాలకు నాలుగు సులబ్ కాంప్లెక్స్ లను అవసరమైన చోట నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానంటూ పంచాయతీ ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందుకుగాను పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధుల ఆర్థిక సహకారం ద్వారా పూర్తి చేస్తానంటూ నాయకులు గ్రామస్తులకు భరోసా కల్పించారు. అంతకుముందు సీసీ డ్రైన్స్, రహదారుల మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సర్పంచ్ అప్పలరాజు స్థానిక నాయకులతో కలిసి పనుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంపడాపు సూర్యనారాయణ,అరుణ ,శ్రీనివాస్, ఈశ్వర రావు, ఉప సర్పంచ్ రమణ, కొవ్వాడ, కందివలస, సర్పంచులు రఘు,గణేష్,జనసేన నాయకులు శ్రీనివాసరావు,బాల అప్పలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కడే. ఎత్తితే ఒట్టు..

- **కంపు కొడుతున్న గ్రామాలు..**
- **నిన్న ఎం.రావివలస. నేడు మండల మంతా అదే తంతు.!**
- **అయితే మాకేంటి అంటున్న అధికారులు.!**



**మెరకముడిదాం మే 11 మేజర్ న్యూస్:** మండలంలో పలు గ్రామాల్లో కొన్నాళ్లుగా చెత్త పేరుకు పోయింది. నెలలు తరబడి చెత్త తరలించే ప్రక్రియ ఆగిపోయింది. చెత్తను తరలించే గ్రీన్ అంబాసిడర్లు కు జీతాలు అందక, వాహనాలు పనిచేయక మూలన పడేసి గప్ చుప్ అయిపోయారు. చెత్తను సేకరించి దాంతో సంపద సృష్టిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. సంపద మాట దేవుడెరుగు.ఆ చెత్త వల్ల ప్రజలు ఆరోగ్యం దెబ్బతినకుండా చూడవలసిన భాధ్యత అధికారులు పై ఎంతైనా ఉంది. పారిశుధ్యం అధ్వానం పై అడిగితే " అయితే మాకేంటి " అని సినిమా డైలాగ్ చెబుతున్నారు. మండలం లో అట్టహాసంగా ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర ఊసే ఇప్పుడు జాడ లేదు.. మండలంలోని 18 గ్రామ సచివాలయాల్లో 29 గ్రామ పంచాయితీ ల పరిదిలో పారిశుధ్యం పనులు ఆగిపోయాయి. ఈ కార్యక్రమం నకు ఖర్చు చేసే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర పేరుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్న ఈ కార్యక్రమానికి మండలంలో ఆదరణ కరువైంది. అధికారుల అలసత్వం, పారిశుధ్య కార్మికుల ఆకలి కేకలు వెరసి పారిశుధ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సంబంధిత అధికారులు అను నిత్యం పత్రికా ప్రకటనలు ఇవ్వడమే తప్ప ఆచరణలో ఒక్క అధికారి కూడా పారిశుధ్యం పై ముందుకు వెళ్లడం లేదు. దీనికి ఎం.రావివలస ఘటనే ఉదాహారణ. పోనీ ఎక్కడో కొన్ని పంచాయితీలలో పారిశుధ్య పనులు జరిగినా, ఇంట్లో చెత్తను వీధిలోకి తెచ్చి వేస్తున్నారన్న ఆరోపణలు చేస్తున్న వారూ ఉన్నారు. ఎం. రావి వలస ఘటన పై పంచాయితీ కార్యదర్శి సంగమేశ్వర రావు పై కాల్ సెంటర్ కు ఫోన్ చేసేందుకు కొందరు సమాయత్తం అవుతున్నారు.

### పత్రికా కథనం పై నాయకులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి

ఇదిలా ఉండగా ఎం.రావివలస పారిశుధ్యం పై మేజర్ న్యూస్ లో ఆదివారం ప్రచురితమైన "ఇది వీధా! చేపల చెరువా! సెలఇవ్వండి." అనే వార్తా కథనానికి ఎం.రావివలస కార్యదర్శి సంగమేశ్వర రావు పరిష్కారం చూపక పోగా, స్థానిక నాయకులకు ఫిర్యాదు చేసినట్లు తెలియ వచ్చింది. దీంతో ఆ పారిశుధ్య సమస్య పరిష్కారం కాక పోగా సమస్య మరింత జటిలం అయింది. అధికారుల అలసత్వం తో ఈ సమస్య రాజకీయం అయినట్లు సమాచారం. మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు లేకపోలేదు.

# పట్టణంలో విస్తృతంగా తనిఖీలు

**చీపురుపల్లి మే 11 మేజర్ న్యూస్:** దేశంలో నెలకొన్న శాంతిభద్రతల దృశ్య తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సోదాలు విస్తృతంగా చేశామని ఎస్సై ఎల్ దామోదర్ రావు విలేకరులకు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పట్టణ పరిధిలోని జన వాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వారికి చెందిన వస్తు సామాగ్రి అన్నింటిని తనిఖీలు చేసిన అనంతరం వారిని విడిచి పెడుతున్నామన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు ప్రజల రక్షణ, భద్రత దృశ్య అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఉంచి వారిని పరిశీలిస్తున్నామన్నారు. నిఘా లో భాగంగా చీపురుపల్లి పరిధిలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ప్రాంతాలలో సోదాలు నిర్వహించామన్నారు. అదేవిధంగా తరచుగా వాహనాలను తనిఖీలు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రత్యేకించి అతిథి గృహాలు, లాడ్జీలు వంటి



ప్రాంతాలలో అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే తమకు సమాచారం అందజేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఇప్పటికే సూచించామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం అందజేయాలని కోరారు.




# మాజీ సర్పంచ్ కుమారుని వివాహనికి హాజరైన వైసీపీ అగ్ర నేతలు





**కొత్తూరు మే 11(మేజర్ న్యూస్):** కొత్తూరు మండలం ఎన్నిరామన్నా పేట వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ తీర్లంగి కృష్ణ మోహన్ కుమారుని వివాహనికి జిల్లాకు చెందిన వైసీపీ అగ్ర నేతలు తరలి వచ్చారు. మాజీ డెప్యూటీ సియం ధర్మాన కృష్ణ దాసు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్ సోదరులు, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, యస్ టి సెల్ అధ్యక్షులు సింహాద్రి,సర్పంచ్ వై ధర్మారావు , లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు: ఎమ్మెల్యే బగ్గు



**సారవకోట మే 11 మేజర్ న్యూస్:** ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.వేసవి తాపం అధికంగా ఉండడంతో సారవకోట, బొంతు జంక్షన్ వద్ద చలివేంద్రాన్ని శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ కి అభినందనలు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. బయటకు రావల్సి వస్తే గొడుగును ధరించాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ , సురవరపు తిరుపతిరావు,కోన వెంకటేష్ , చిన్నాల సింహాచలం ,ఇసా నాగరాజు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి విడుదల రజినిపై

# పోలీసుల ప్రవర్తన హేయం

### ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట మే 11 మేజర్ న్యూస్ :** బీసీ నేత, మాజీ మంత్రి విడదల రజినిపై చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు దౌర్జన్యంగా ప్రవర్తించడం చాలా దురదృష్టకరమని, ఓ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన రజినిని పోలీసులు పక్కకు నెట్టడం అన్యాయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కంతేరులో కూడా ఎంపీటీసీ అయిన దళిత మహిళ కల్పనను రాత్రి 3 గంటలకు అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఈ దాష్టీకాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ఈ ఘటనలపై జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, ఈ అన్యాయాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శంకర్ రెడ్డికి ఘన సన్మానం



**సంతబొమ్మాళి, మే 11, మేజర్ న్యూస్ :** ఏపీ ఓల్డ్ ఏజ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సీనియర్ పాత్రికేయులు కర్రి శంకర్ రెడ్డి కు సంతబొమ్మాళి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతబొమ్మాళి లో ఆదివారం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కర్రి శంకర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఉండటం ఎంతో అవసరమన్నారు. ఐక్యమత్యంతోనే జర్నలిస్టుల సంక్షేమం సాధించవచ్చు అన్నారు. పాత్రికేయుల రక్షణ కోసం చట్టాలు ఉన్నప్పటికీ వారిపై ఎక్కడికక్కడ దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఖచ్చితమైన ప్రమాణాలతో వార్తలు రాయడం సమాజానికి మేలు చేకూరుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉన్న నాడే వారి కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వ హించగలరని తెలిపారు. సన్మానం చేసిన సంతబొమ్మాళి ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూపాన గౌరీ శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సూరడా జోగారావు,కార్యదర్శి పాండవ సంతోష్, సభ్యులు భీమారావు, జోగారావు, రవి, రింకు పాల్గొన్నారు.

## ఘనంగా వరహాలక్ష్మి నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట

**కొత్తూరు మే 11( మేజర్ న్యూస్):** కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయితీ మహాసింగి గ్రామం లో వరహాలక్ష్మి నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోగుల వర ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో మూడు లు కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితుల మంత్రాలు, హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విగ్రహ ప్రతిష్ట చేశారు. కార్యక్రమం చివరి రోజున వివిధ గ్రామాలు నుండి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతిష్ట కార్యక్రమానికి కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ హాజరయ్యారు. అన్న ప్రసాద కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు ఆయన దేశం నేతలు యల్ భగవాన్ దాస్ నాయుడు, పడాల లక్ష్మణరావు, సి హెచ్ జోగినాయుడు కార్యక్రమ నిర్వాహకుడు గోగుల ప్రసాద నాయుడు, స్వాగతం పలికారు. ఆర్ యస్ యస్ నేత పొగిరి రవి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, మే 11, మేజర్ న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చే స ు కో వ డా ని కి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం



**నరసన్నపేట మే 11 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని హట్కో కాలనీ ప్రాంతంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక కాలనీకి చెందిన సుమారు 200 మందికీ వివిధ రకాల రోగనిర్ధారణ పరీక్షల నిర్వహించుకున్నారు. జేమ్స్ ఆసుపత్రి యాజమాన్యం వైద్యుల సూచనల మేరకు మందులు ఉచితంగా అందజేశారు. షుగర్, బిపి మొదలగు వైద్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. వైద్యుల దీప్తి రోగులను పరీక్షించి మందులు అందజేశారు. వైద్య సదుపాయం అధిక మొత్తంలో అవసరమైన రోగులను గుర్తించి రాగోలు జేమ్స్ వైద్యశాలకు రిఫర్ చేశారు. కంటి వైద్యులు నిర్వహించిన పరీక్షలలో ఆపరేషన్ అవసరమైన వారికి జేమ్స్ వైద్యశాలలో ఉచితంగా కంటి శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు సూచనలు చేశారు. జేమ్స్ వైద్యశాల వారి సహాయ సహకారంతో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు బి. సంతోషి గోపి, కాలనీ పెద్దలు, బిగ్ టీవీ ప్రతినిధులు కాశి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**పలాస, మే11, మేజర్ న్యూస్:** విద్యాబుద్ధులు నేర్చుకునే రోజులు లో తోటి విద్యార్థులు తో ఉన్న అనుబంధాలు,నాటి జ్ఞాపకాలు నేటికీ పదిలం అంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం లో సందడి చేశారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల చినబాడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అదే పాఠశాల లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన జవాన్ లకు జోహార్లు పలికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే తమతో పాటు చదువున్న 6 గురు స్నేహితులు చనిపోవడం తో వారికి కూడా సంతాపం తెలియజేసారు. అలాగే విద్యా బుద్దులు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానం చేసారు.కాగా 22 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు అప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొన్నారు.ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.అనంతరం ఆట పాటలతో సందడి చేశారు.దింతో పాటు గా చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం రూ. 50 వేలు రూపాయలను వితరణ గా పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు,పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## పాఠశాల విద్యను ప్రయోగశాలగా మార్చొద్దు: రాజు




**బొబ్బిలి, మే1, మేజర్ న్యూస్:** ప్రభుత్వం పాఠశాల విద్యలో ప్రవేశపెడుతున్న సంస్కరణలో అనేక ఆశాస్త్రీయ మైన అసంబద్దాలు చోటుచేసుకున్నాయని వాటిని తక్షణమే సరిచేసి ప్రాధమిక విద్యను పటిష్టం చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో సి హెచ్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ పాఠశాల విద్య, ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వాలకు ప్రయోగశాలలు అయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం 6 పాఠశాలల పద్దతిని ప్రవేశపెడితే ప్రస్తుత ప్రభుత్వం 9 రకాల పాఠశాలల అమలుకు సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ 9 రకాల పాఠశాలల్లో విద్యార్థుల ,ఉపాధ్యాయుల నిష్పత్తి ఒక్కో పాఠశాలకు ఒక్కో రకంగా ఉందన్నారు. 6 నుండి 10 వరకు ఉండవలసిన ఉన్నత పాఠశాలలోగత ప్రభుత్వం 3,4,5 తరగతులను విలీనం చేస్తే ఈ ప్రభుత్వం 1,2 తరగతులను కూడా విలీనం చేస్తుంది. ఇ లాంటి ప్రయోగాల వల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర గందర గోళం లో ఉన్నారన్నారు. పై అసంబద్దాలను విద్యాహక్కు చట్టంకు లోబడి సరిచేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో శాస్త్రీయమైన ,స్థిరమైన విద్యా విధానాలు ఉన్నప్పుడే విద్యార్థి అబ్యాసం క్రమాభివృద్ధి చెందుతున్నదని అన్నారు. అలాగే మిగులు పాఠశాల సహాయకులను ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా నియమించాలని చేస్తున్న ఆలోచన న్యాయ సమ్మతమైంది కాదన్నారు. ఈ అసంబద్దాలను సరిచేయాలని కోరుతూ ఎపిటీఎఫ్ రాష్ట్ర స్థాయిలో ఈనెల 14 న విజయవాడ ధర్నా చౌక్ నందు ధర్నాను నిర్వహిస్తున్నదని ఎపిటీఎఫ్ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.జిల్లా నాయకుడు జోగినాయుడు మాట్లాడుతూ 12 వ పి అర్ సి, మధ్యంత భృతి ప్రకటించాలని, కరువు భత్యం,11 వ పి అర్ సి బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రమేష్, నాగేశ్వర రావు, దర్శనం, చిన్నారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఉచిత సైకిల్స్, స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

**బాడంగి, మే 11, మేజర్ న్యూస్:** టతీద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు వికె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరొకసారి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అనాథ విద్యార్థుల కోసం ఉచిత విద్యా కార్యక్రమాలను చేపట్టిన ఈ ఫౌండేషన్, గత ఏడాది 500 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందించడమే కాక, 50 మంది విద్యార్థులకు నెలవారీ స్కాలర్షిప్ మంజూరు చేసింది.ఈ విద్యా సంవత్సరంలో కూడా 100 మంది బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ10 మంది మెరిట్ విద్యార్థినులకు స్కాలర్షిప్ మంజూరు చేయనున్నారు అని బాడంగి హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ కొల్లి ఈశ్వరరావు అన్నారు ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఉచిత సైకిల్ కోసం ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలు. వారి నివాసం నుండి పాఠశాల దూరం కనీసం 2 కిలోమీటర్లకు పైగా ఉండాలని ఆయన అన్నారు అంతేకాకుండామొదటి ప్రాధాన్యతతల్లిదండ్రులిద్దరూ లేని వారు కు,రెండవ ప్రాధాన్యత తండ్రి లేనివారు,మూడవ ప్రాధాన్యత తల్లి లేనివారు కు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు స్కాలర్షిప్ కోసం ప్రస్తుతం 9వ లేదా 10వ తరగతిలో చదువుతున్న బాలికలు అర్హులు అవుతారు అని తెలిపారు దరఖాస్తు చేసేటప్పుడు సమర్పించవలసిన పత్రాలు స్టడీ సర్టిఫికేట్, గత విద్యా సంవత్సరపు మార్కుల మెమో,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,విద్యార్థినిని గుర్తించే ఫోటో, ఉండాలి అని అన్నారు దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి మరిన్ని వివరాలకు ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు 9441306012 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు ఈ సంకల్పం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు శక్తినిచ్చే ప్రయత్నం జరుగుతోంది. అర్హులైన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు

## మహ్మదీయ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు



**విశాఖపట్నం మే 11 మేజర్ న్యూస్):** చినవాల్తేరులోని మహ్మదీయ మసీదు ఆవరణలో ముస్లింలు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్ రుద్ర గారి పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు. మహ్మదీయ మస్జిద్ యూత్ ఆధ్వర్యంలో గౌసేపాక్ నిషానీ వద్ద ప్రార్థనలు నిర్వహించి ప్రతాప్ రుద్రకు సాదర స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. మదర్సా విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లతో పాటు పుస్తకాలు, పెన్ పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పీతల అమరేంద్ర, ఆయన కుమారుడు అవినాష్ యాదవ్ (యాదవ సంఘ నేత)తో పాటు ముస్లిం పెద్దలు, యూత్ కమిటీ సభ్యులు అంగ రంగ వైభవంగా ప్రతాప్ రుద్ర జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## వీర జవాన్‌లకు అశ్రు నివాళి



**చీపురుపల్లి మే 11 మేజర్ న్యూస్:** వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కి స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విసినగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా పలువురు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిదాడిగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడుల్లో దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందారనే వార్త ఆంధ్ర రాష్ట్రం, యావత్ భారత్ లో ప్రతి ఒక్కరినీ కలచివేసిందన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**రామభద్రపురం, మే 11, మేజరు న్యూస్:** తగిన ప్రోటోకాల్ పాటించకుండా తమ ఇష్టాను సారం అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలుగా నిర్వహిం చిన ఏపిఐఐసి,స్థానిక రెవిన్యూ అధికారులపై తగిన చర్యలు తీసు కోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు విజయ నగరం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు,మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు స్థానిక విలేఖరులకు తెలిపారు.శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ మండలం కొట్టక్కి రెవిన్యూ పరిధిలోని ఏపిఐఐసి సంస్థకు సుమారు 100 ఎకరాల పైబడి భూమి ఉన్నది.అయితే ఆ భూములు రెవిన్యూ పరంగా కొట్టక్కి గ్రామానికి చెందిన రైతులకు చెందినవి అయినప్పటికీ మిర్తివలస పంచాయతీ మధురా గ్రామం కారేడువలసలో ఉన్నవి.విజయనగరం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ యమ్ యస్ యమ్ ఇ పార్క్ మంజూరు చేయించి స్థానిక శాసనసభ్యుడు బేబినాయనతో కలిసి అక్కడ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం హర్షణీయమే అయినప్పటికీ ఆ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ని అయిన నన్ను గాని,ఆ గ్రామ పరిధిలోని వార్డు సభ్యుడుని గాని ఆహ్వానించకపోవవడం,అక్కడ కనీసం మా గ్రామ పంచాయతీ పేరును కూడా తెలపకపోవడం యావత్ మా గ్రామ ప్రజలను అవమానపర్చడమేనని ఆవేదన వెలిబుచ్చారు.ఏపిఐఐసి అధికారులు,స్థానిక మండల రెవెన్యూ అధికారులు వారి ఇష్టమొచ్చిన వారిని ఆహ్వానించి మంత్రి, ఎంపీ, శాసనసభ్యుని దృష్టిలో పడాలనే తాపత్రయంతో సంబంధం లేని వారిని కూడా వేదిక మీద కూర్చోబెట్టి పార్టీ కార్యక్రమంలా నిర్వహించడం చాలా బాధాకరమని అన్నారు. భవిష్యత్లో ఇటువంటివి పునరావృతం కాకుండా అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బడి బాట కార్యక్రమంలో హెచ్ఎం రాంబాబు



**మెరకముడిదాం మే 11 మేజర్ న్యూస్:** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల లో చదువు కొంటే అందువల్ల కలిగే ప్రయోజనాలను తెలియ జెప్పే మోటివేషన్ కార్య క్రమంను చినబంటుపల్లి ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి.రాంబాబు చేపట్టారు. బడి బాట పేరుతో చినబంటుపల్లి గ్రామంలో ఆదివారం బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించితే ఉపయోగాలు ను విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా బడి ఈడు గల పిల్లలను మరియు ప్రైవేట్ స్కూల్ పిల్లలను తమ పాఠశాలలో జాయిన్ అవ్వమని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విశాలమైన తరగతి గదులు, ఆకర్షణీయ మైన ఆటస్థలం, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, త్రాగడానికి ఆర్ ఓ వాటర్, ఎలక్ట్రానిక్ పరికరాలతో విద్యాబోధన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం , పరిశుభ్రమైన టాయిలెట్ నిర్వహణ మొదలగు సౌకర్యాలు తో వారి పిల్లల భవిష్యత్తుకు మంచి బోధన జరుగుతుందని తెలిపారు.

## కాగాం వీఆర్వో గర్భాపు ఆనంద్ అకాల మరణం



**తెర్లాం మే 11(మేజర్ న్యూస్):** మండల పరిధిలోని కాగాం గ్రామానికి చెందిన గర్భాపు ఆనంద్ వీఆర్ఏ అకాల మరణం చెందారు. ఈయన గత కొంతకాలంగా ఆరోగ్య రీత్యా అంతంత మాత్రంగా ఉన్నావిధులు మాత్రం చక్కగా నిర్వహించేవారు. అయితే శనివారం గుండుపోటు వచ్చి అకాల మరణం చెందినట్టు కుటుంబీకులకు తెలిపారు. కాగా%శీ% రెవెన్యూ పరిధిలో గల గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలు అందించి అందరిహృదయాల్లో మంచి స్థానం దక్కించుకున్నారని అతని ఆత్మ శాంతించాలని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని తెలియజేశారు మృతి చెందిన ఆనంద్ దహన సంస్కారాలకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణమూర్తి నాయుడుతో 5000 రూపాయలు కుటుంబాన్ని కి ఆర్థిక సహాయాన్ని అందించారు . మృతి చెందిన గర్భాపు ఆనంద్ మృతి పట్ల జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాని కార్యదర్శి మోటూరు తేజోవతి తమ సంతాపాన్ని తెలియజేస్తూ ప్రగాఢ సానుభూతి అందించారు .అదేవిధంగా గ్రామ రెవెన్యూ వీఆర్వోలు వీఆర్ఏలు తమ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ సానుభూతి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీఆర్వోలు వీఆర్ఏలు ఉన్నారు.

## డీసీసీబీ చైర్మన్ తాతారావుకు శుభాకాంక్షలు తెలిపిన వెంకట్రావు



**విశాఖపట్నం, మే 11, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రముఖ యాదవ నాయకుడు శ్రీ కోన తాతారావు డిసిసిబి చైర్మన్‌గా నియమితులైన నేపథ్యంలో, విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కరమాని వెంకట్రావుఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఉత్తరాంధ్ర యాదవుల హక్కులు, గుర్తింపుకు ఈ నియామకం ఎంతో గౌరవం కలిగించిందని, కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయంతో సమతుల్యతకు పాటుపడుతోందని” తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోంపా గోవిందు, గుంటుబోయిన రవికుమార్, నర్సింగ్ రావు, నక్క కనకరాజు, పల్ల మహేష్, కోడిబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం



**గరుగుబిల్లి, మే 11, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈమేరకు శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యా ర్థులకు ఆదివారం క్రీడా పోటీలను నిర్వహించారు. అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంధా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## టీడీపీ కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం



**గరుగుబిల్లి,మే11, మేజర్ న్యూస్:** కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం వుంటుం దని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి, కురుపాం నియో జకవర్గం పరిశీలకులు ఆరేటి మహేష్ అన్నా రు. మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్ లో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల, విస్తృత స్థాయి సమావేశంను మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ పరిశీలకులు మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్ని కలకు సంబంధించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసు కుని బూత్ స్థాయి నుంచి రాష్ట్ర రాయి వరకు కష్టపడే కార్యకర్తలతో కమిటీలను వేయడం జరుగుతుం దన్నారు. ఈమేరకు గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవితోపాటు,ఇతర కమిటీ నియామకానికి సంబంధించి కార్య కర్తల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి నివేదిక ఇవ్వడం జరుగు తుందని ఈమేరకు పార్టీ తీసుకున్న నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి త విటినాయుడు (రాంబాబు), ద్వారపురెడ్డి సత్యన్నారాయణ (సత్తిబాబు), పెద్దింటి పూర్ణచంద్ర రావు, నల్ల తిరుపతినాయుడు, మరడాన నారాయణస్వామి, పల్ల పాపినాయుడు,బోను సత్యనారా యణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

**సీతంపేట మే 11మేజర్ న్యూస్ :** సీతంపేట దోనుబాయ్ జంక్షన్ వద్ద ఆదివారం సాయం కాలం స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో వాహనాలు తనికీలు నిర్వహించారు ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనికీలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ బృందం పాల్గొంది

## 14 నుంచి తోటపల్లిలో కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ కార్యక్రమం



**గరుగుబిల్లి, మే11, మేజర్ న్యూస్:** శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయంలో కెరీర్ గైడెన్స్ పై శిక్షణ కార్యక్రమము ను నిర్వహించనున్నామని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు. కెరీర్ గైడెన్స్ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ప్రధాన శిక్షకులుగా విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి జె మురళి వ్యవహరిస్తున్నారని డాక్టర్ పారినాయుడు వెల్లడించారు. 15 సంవత్సరాల నుంచి 35 సంవత్స రాల మధ్య వయస్సు కలిగి పదవ తరగతితో పాటు ఆపై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉన్నత చదువులు, పోటి పరీక్షలలో ఎలా విజయం సాధించాలి, బృంద కార్యక్రమాలు, నిర్వహణ హార్ట్ ఫుల్ నెస్ ధ్యానము ద్వారా తెలివితేటలను ఎలా పెంచు కోవచ్చు,యూత్ సెమినార్లు,మూవీ చిత్ర ప్రదర్శన, తదితర అంశాలపై ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచిత వసతి తోపాటు భోజన సదుపాయ మును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి సంబంధించి పేర్లు నమోదు చేసు కోదలచిన వారు డోల్లు నవజీవన్ 9177114333,డి వాసుదేవరావు 8179012050, మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని డాక్టర్ పారినాయు డు తెలిపారు.




## జిల్లాలో పెండింగ్ నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి



**గుమ్మలక్ష్మీపురం, మే 11 (మేజర్ న్యూస్):** జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంధని ఇది ఎంత మాత్రం సరైనది కాదని పలువురు వక్తలు విమర్శించారు. ఆదివారం పార్వతిపురం స్థానిక ఎన్జీవో హెూంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, కరణం రవీంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ, జిల్లాలో నీటి ప్రాజెక్టులపై రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను సదస్సులో నాయకులు ఎత్తి చూపారు. ఈ ఏడాది బడ్జెట్లో కూడా జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న జంఝావతి, అడారుగెడ్డ, కారిగెడ్డ, వనకబడి, పెద్దగెడ్డ పోజెక్టులకు నిధులు నిల్ గానే ఉన్నాయని అన్నారు. తోటపల్లి ప్రాజెక్టు పూర్తికి అధికారులు 590 కోట్లు అడగగా ఉద్యోగుల భత్యం కోసం ఇచ్చిందని 47 కోట్లు విడుదల చేసిందని ఇది చాలా అన్యాయమని వాపోయారు.

లక్షల కోట్లుతో అమరావతి ఖర్చు చేస్తామని అంటున్న చంద్రబాబుకు పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధి అక్కర లేదా అని నాయకులు చంద్రబాబుని ప్రశ్నించారు. ఆది నుండీ జిల్లాకు జరుగుతున్న అన్యాన్ని పోరాడి తిప్పికొట్టాలని అందుకు తోటపల్లి, పెద్దగెడ్డ నిర్వాసితుల, రైతుల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలిలుపునిచ్చారు. అందులో భాగమే ముందు రైతులు సంతకాలు చేసి గ్రామ సచివాలయల వద్ద మే 21 నుండి 24 వరకు నిరసనలు తెలియజేసి వినతులు అందిస్తామని, అనంతరం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## నందివానివలస సమీపంలో కరిరాజులు సంచారం



**గరుగుబిల్లి, మే11, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలో ఆదివారం ఏనుగులు సంచరిస్తున్నాయి. గడిచిన కొద్ది రోజుల నుంచి కొమరాడ, జియ్యమ్మవలస , మండలాల పరిధిలోని ఆయా గ్రామాల పరిసరాల్లో సంచరించిన ఏనుగుల గుంపు మరల మండల పరిధిలోని నందివానివలస గ్రామ పరిసరాల్లోకి వచ్చిన ఏనుగులు గుంపు ఆదివారం ఉదయం తామరచెరువులో కొంత సేపు సేద తీరాయి. అనంతరం పంట పొలాల్లో సంచరించాయి. అయితే నందివానివలస గ్రామ పరిసర ప్రాంతాలల్లోని పంట పొలాల్లో సంచరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు అరటి తదితర పంటలను పాడు చేస్తుండ డంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# సాధనతోనే గమ్యానికి చేరుకోగలం: పల్లా



**పాత గాజువాక, మే 11, మేజర్ న్యూస్:** క్రీడాకారులు గానీ అలాగే ఏ రంగంలో ఉన్న పిల్లలందరూ కేవలం సాధన తోనే ఆ గమ్యాన్ని చేరుకోగలరని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ అన్నారు, గాజువాక కాకతీయ మైదానంలో సీనియర్ క్రికెట్ అసోసియేషన్ ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారులు నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి చేరాలని కోరారు, మా చిన్నతనంలో ఇటువంటి సౌకర్యాలు గాని ప్రోత్సాహకాలు గాని లేవని ఈ ఉచిత వేసవి శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి లు కసిరెడ్డి నూకరాజు, రాజారావు మాట్లాడుతూ విద్యార్థుల కోసం క్రికెట్,కబడ్డీ, అథ్లెటిక్, బాక్సింగ్ తదితర క్రీడలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో టీడీపీ గాజువాక ఇంచార్జీ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, బొడ్డు నరసింహ పాత్రుడు, జనసేన నాయకులు గంధం వెంకటరావు, సీనియర్ జర్నలిస్ట్ కసిరెడ్డి వెంకట రమణ, గాజువాక గ్రీన్స్ క్రికెట్ టీమ్ సీ పి రెడ్డి, అసోసియేషన్ సభ్యులు రెడ్డి, రామకృష్ణ, గంధం నగేష్, ప్రభు, వెంకటరావు, చెట్టి రమణ, సత్పల్ సింగ్, అచ్యుత్ వి. కృష్ణ పెద్ద సంఖ్యలో అభ్యాసకులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యనపాత్రుడును కలిసిన మేయర్ పీలా



**నర్సీపట్నం, మే 11, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా నర్సీపట్నంలోని స్పీకర్ స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ విశాఖపట్నం నగర అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై విలువైన సూచనలను మేయర్ కు సూచించారు. విశాఖ నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలకు, సంక్షేమ కార్యక్రమాలకు, నగర అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తగిన సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని మేయర్ కు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు అధికారులు మధ్య సమన్వయంతో సాధారణ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాటిలో ప్రజా అభిప్రాయాలను ఆహ్వానించి పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఈ సమావేశాలు నగర పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా చేయాలని మేయర్ కు ఆయన సూచించారు. ఈ సందర్భంగా విశాఖ నగర అభివృద్ధి కి సూచనలు, సలహాలు అందించి మంచి పాలనతోపాటు విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ స్పీకర్ ను అభ్యర్థించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**నెల్లిమర్ల, మే 11, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన చెక్కును నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి లబ్ధిదారుకు ఆదివారం అందజేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన మహమ్మద్ షరీఫా బేగం ఇటీవల అనారోగ్యంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. చికిత్స కోసం అయిన ఖర్చును మంజూరు చేయాలని ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. అలా మంజూరైన మొత్తం రూ 30 వేలకు చెక్కును ఎమ్మెల్యే మాధవి బేగంకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. బేగం, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లిమర్ల పట్టణ జనసేన పార్టీ నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, సిరిగుడి వాసు పాల్గొన్నారు.

## ఈశ్వరాలయ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి,మే 11: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం కింతలి వాని పేట గ్రామంలో కోనేరు మధ్యలో ఏర్పాటు చేసినటువంటి పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ట ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి శాసనసభ్యులు బేబి నాయన విచ్చేసి ప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. తదుపరి కింతలి వాని పేట గ్రామ ప ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొనే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం, మే 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై మే 12 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియచేశారు.

## సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, మే 11, మేజర్ న్యూస్:** కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో కురుపాం మండలం, గుజ్జిపాడు గ్రామంలో సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంకాలం ఎస్ ఐ నారాయణ రావు మాట్లాడుతూ, సారా తాగడం వలన కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని ఈ మేరకు ప్రభుత్వం కూడా సారా తాగిన వారి పైన తయారీ దారులపైన కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ మేరకు ప్రజలు సారా పై దృష్టి పెంచుకోకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనంతరం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


